# ఆది అపోస్తలులు యేసుక్రీస్తు నామమును బోధించారా?



















| | | | | | |
|---|---|---|---|---|---|
| హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ |
| ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ |
| యషువ మెస్సీయ | ఈసోస్ క్రిస్టోస్ | ఈసస్ క్రైస్ట్ | జీసస్ క్రైస్ట్ | యేసుక్రీస్తు | ఈసా మస్సీ |

యేసుక్రీస్తు నామములో బాప్తీస్మములు ఇచ్చారా? నిజంగా మీకు బైబిలు తెలుసా? బైబిలు చరిత్ర తెలుసా? తెలియకపోతే నేర్చుకోండి అంతేగాని తప్పుడు బోధలు అబద్ధపు ప్రకటనలు చేయకండి. అనేకమందిని మీ దుర్బోధతో నరకమునకు పాత్రులనుగా చేయకండి. **తెలుగు బైబిలు AD 1712-1953 కాలము నాటిది. "బైబిల్ సమాచార్" పుస్తకం 135-143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి.** తెలుగు బైబిలుకి ముందు మన దేశంలో బ్రిటీషర్స్ ఉన్నారు. వారి వద్ద ఇంగ్లీషు బైబిలు ఉంది. ఇంగ్లీషు బైబిలుకి ముందు గ్రీకు బైబిలు ఉంది. గ్రీకు బైబిలుకి ముందు హెబ్రీ బైబిలు ఉంది. ఆది అపోస్తలులంతా హెబ్రీ బైబిలును (తోరా / ధర్మశాస్త్రము – ప్రవక్తల వచనములు) ఆధారంచేసుకునే బోధలు చేసారు.అపోకార్య. 13:14,15 అందులో 325లకుపైగా ప్రవచనములను తీసుకుని క్రొత్తనిబంధన పుస్తకములను వ్రాసారు. ఆది అపోస్తలులు ముందుగా వ్రాసిన పత్రిక : అన్యజనులకు సున్నతి అవసరంలేదనే పత్రిక అ॥కార్య॥ 15:19,20,23-31. తరువాత క్రొత్తనిబంధన పుస్తకములు AD 40-100 వరకూ వ్రాయబడినవి. తరువాత అవి గ్రీకులోనికి, ఇతర బాషలలోనికి, ఇంగ్లీషు, తెలుగు, హిందీ మొ॥గు బాషలలోకి అనువదించబడినవి.

**క్రైస్తవ బోధకులు ముఖ్యంగా, యేసునామం గ్రూపువారు బ్రన్‌హాం ని ఏడవ సంఘకాలదూత అని తప్పుడు ప్రచారంచేస్తూ, అపోస్తలులు యేసుక్రీస్తు నామంలో బాప్తిస్మములిచ్చారని AD 1712-1953లో వచ్చిన తెలుగు బైబిలును చూపిస్తూ, ఆది అపోస్తలులు బోధించిన "యషువ మెస్సీయ" నామమును మరుగుచేయుచూ దొంగబోధలుచేయుచూ అనేకమందిని అనేక మతశాఖలనుండి దొంగిలించుకొని వచ్చి రెండంతలు నరకపాత్రులనుగా చేయుచున్నారు.** వీరికి అసలు ఆది అపోస్తలులబోధ గాని, మాదిరిగాని తెలియదు. ఆఖరికి బ్రన్‌హం కూడా ఆది అపోస్తలుల బోధగాని, మాదిరిగాని క్రైస్తవ మతశాఖలవారికి చూపించలేకపోయాడు. అతను ఒక బాప్టిస్ట్ మతశాఖ నుండి వచ్చిన వ్యక్తి. జీసస్ నేమ్ అనే మతశాఖను స్థాపించాడు. **గనుక జీసస్ నేమ్ (యేసునామం) కూడా ఒక మతశాఖే గాని ఆది అపోస్తలులు స్థాపించిన సమాజము కాదు. గనుక యేసునామంవారి మోసమునుండి బయటకు రండి. సత్యాన్వేషణ చేయండి.**

అపోస్తలులంతా **"యషువ మెస్సీయ"** నామమును బోధించారు. ఆనామములోనే బాప్తిస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు. ఆ నామము కొరకే పోరాడమన్నారు. (అ॥కార్య॥ 2:38, 4:12, యూదా 1:3) అపోస్తలులుపయోగించిన **"యషువ మెస్సీయ"** నామమును రెండవ శతాబ్ధంలో ఈసోస్ క్రిస్టోస్‌గాను, 16వ శతాబ్ధంవరకు ఈసస్ క్రైస్ట్‌గాను **(INRI)** 17వ శతాబ్ధంలో జీసస్ క్రైస్ట్‌గాను, తర్జుమాదారులు మార్పుచేసి అసలు నామమును మరుగుచేసారు. మనుష్యులు తర్జుమాచేసి పెట్టిన ఈ నకిలీ నామములలో (ఈసోస్ క్రిస్టోస్, ఈసస్ క్రైస్ట్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామస్సీ మొ॥నవి) రక్షణ లేదు ఉండదు (అ॥కార్య॥ 4:12) గనుక యేసునామం వారి మోసంలోపడి మోసపోక నేడైనా సత్యమును గ్రహించి, ఆనీచమైన మతశాఖనుండి బయటకు వచ్చి సత్యమును అంగీకరించవలసినదిగా కోరుచూ మీకై ఈ పత్రిక వ్రాయుచున్నాము. ఇంకనూ పూర్తి వివరములకు మమ్మును సంప్రదించండి. మీకు అన్నివిషయములు చెప్పగలము.

***ఆత్మ సమాజములతో చెప్పుచున్నమాట చెవిగలవాడు వినునుగాక!***


**AOTLE - INDIA**
MALIKIPURAM - 533 253, E.G.Dt.,A.P.,India.
www.aotle-india.org
Mobile: 98493 85038


ప్రాంతీయ చిరునామా: